




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 25 అక్టోబర్ 2025


### కబ్జాకు గురైన రేళ్ళకుంట శిఖం భూములను పరిశీలించిన

# హైడ్రా ఇరిగేషన్ డిఈ అర్చన

## సమగ్ర విచారణ అనంతరం చర్యలు



మిగతా 2 లో..

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో చెరువు కుంటలు,శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయనీ ఇటీవల స్థానికులు అధికారులకు ఫిర్యాదు ఇచ్చేశారు. ఈ నేపథ్యంలో




### విజ్ఞాన వినియోగంతో ఉజ్వల

# భవిష్యత్తు పొందాలి

- నూతన పరిశోధనలకు "కావేరి" దేశంలోనే ఆదర్శం కావాలి
- పరిశోధనా ఫలాలు రైతులకు చేరువ చేయాలి
- వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**గజ్వేల్ మేజర్ న్యూస్.....**

జాతీయ ప్రమాణాలతో కూడిన కావేరి విత్తన పరిశోధన కేంద్రం జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారం శివారులోని కావేరి విత్తన పరిశోధన కేంద్రం, కావేరి విశ్వ విద్యాలయం పరిశీలించి ఇంటిగ్రేటెడ్

మిగతా 2 లో..

# బూడిదలా బందీ అయిన స్వప్నాలు

కాలి బూడిదగా మారిన వారి గమ్యం...
మంటల్లో మిగిలింది కేకల ప్రతిధ్వని...
అగ్ని తాకిడికి అర్థాంతరంగా ముగిసిన ప్రయాణం..
కర్నూల్ బస్సు ప్రమాదంలో తల్లి కొడుకు.. మరొకరు మృతి...
కావేరి బస్సు రూపురేఖలు మస్తు... లోపల అంతా స్వస్థ...
పటాన్ చేరు గోదాం నుండి...రాత్రి 9:30 నిమిషాలకు... కావేరి బస్సు బయలుదేరింది...
అంబేద్కర్ చౌరస్తా వద్ద కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కిన తల్లి కొడుకు....
బీరంగూడ లో బస్సు ఎక్కిన అశ్విన్ రెడ్డి....
మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఐదు లక్షల పరిహారం...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండల పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో నివాసం ఉంటున్న పద్మ ప్రియ ,రాము కొంతకాలంగా ఇక్కడే స్థిరపడి నివాసం ఉంటున్నారు.. బెంగళూరుకు చెందిన ఫిల్మన్ బేబీ (64) ఆమె కుమారుడు కిషోర్ కుమార్ (41) కిషోర్ కుమార్ సోదరి అక్క పద్మప్రియ బావ రాము ఇంటికి దీపావళి పండుగ సందర్భంగా వచ్చి రాత్రి పటాన్ చేరు లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఎక్కి బయలుదేరారు..బీరంగూడ చౌరస్తాలో అశ్విన్ రెడ్డి ట్రావెల్స్ బస్సు ఎక్కాడు, వీళ్లు ముగ్గురు పటాన్ చేరు నుండి బెంగళూరు వెళ్తుండగా కల్లూరు మండలం





మిగతా 2 లో..

### పత్తి దిగుబడి తగ్గి నిరాశ...

# వరి కోతకు రానివ్వని వర్షాలు

## రాజకీయ హడావుడిలో రైతు సమస్యలపై మౌనం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో పత్తి, వరి రైతులు ఈ సీజన్‌లో తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే పత్తి దిగుబడి అంచనాలకు తగ్గిందని బాధపడుతున్న రైతులు, ఇప్పుడు వరి పంట కోతకు రానివ్వని వర్షాలతో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వర్షాల కారణంగా పొలాల్లో నీరు నిలిచిపోయి, పత్తి నాణ్యత దెబ్బతింది. వరి పంటల్లో అడవి పందులు పెద్ద ఎత్తున నష్టం చేస్తున్నాయి. వర్షం, జంతు దాడులు రెండూ కలిసి రైతుల చెమట చిందించిన పంటను మట్టి చేస్తుండగా, ప్రభుత్వం, రాజకీయ నాయకులు మాత్రం లి"ఎన్నికల హడావిడి"లిలో మునిగిపోయారు.



మిగతా 2 లో..

## కబ్జాకు గురైన రేళ్ళకుంట శిఖం భూములను పరిశీలించిన

# హైడ్రా ఇరిగేషన్ డిఈ అర్చన




(మొదటి పేజీ తరువాయి..)

గురువారం హైడ్రా ఇరిగేషన్ డి ఈ అర్చన సర్వే సంఖ్య 71 లోని రెళ్ళ కుంటను ఆకస్మికంగా పరిశీలించారు.కుంట శిఖం భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి అన్న ఫిర్యాదులపై స్పందించి రేళ్ళకుంటను అన్ని కోణాల్లో పరిశీలించారు. రేళ్ళ కుంట శిఖం భూములను మాయం చేస్తూ ఆకృతి బహుళ జాతి నిర్మాణాలను చేపట్టడంపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా లాటిట్యూడ్ పాయింట్లు పరిగణలోకి తీసుకొని విచారణ చేపడతామన్నారు. ఇందుకోసం త్వరలో ఇరిగేషన్ బృందం సమగ్ర విచారణ చేపట్టి కుంట శిఖం భూములను కబ్జాకు గురికాకుండా రక్షించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగువిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా గత ఐదు నెలల కిందట రెవెన్యూ , ఇరిగేషన్ శాఖల అధికారులు ఆకృతి బహుళ జాతి నిర్మాణాలు శిఖం భూముల్లో చేపడుతున్నారని వచ్చిన ఫిర్యాదు నామమాత్రంగా స్పందించారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ జరిపిన రిపోర్టును ఇంతవరకు బహిర్గతం చేయకపోవడం ఏంటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇరు శాఖల అధికార యంత్రాంగం అక్రమార్కులకు అండగా నిలుస్తూ రేళ్ళ కుంట చెరువు ను మాయం చేసేందుకు పథకం రచిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. కాగా కుంట రక్షణకు స్థానికులు ఇటీవల ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయగా హైడ్రా ఇరిగేషన్ అధికారులు రంగంలోకి దిగి రేళ్ళ కుంట ఆక్రమణకు గురికాకుండా త్వరలో సమగ్ర దర్యాప్తు చేపట్టి రక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గత సెప్టెంబర్ 4వ తేదీన సర్వే సంఖ్య 21 దామర చెరువు ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్లు ఆక్రమించి మైత్రి లేక్ వ్యూ అక్రమ విల్లాలు నిర్మించడం జరిగిందన్న ఫిర్యాదులపై హైడ్రా ఇరిగేషన్ బృందం పరిశీలించడం జరిగింది. వీటికి సంబంధించిన సమగ్ర దర్యాప్తును కూడా పూర్తిచేసి చెరువు కబ్జాకు గురికాకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# బూడిదలా బంది అయిన స్వప్నాలు



(మొదటి పేజీ తరువాయి..)

చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ కావేరి బస్సు అర్ధరాత్రి మూడు గంటల 30 నిమిషాల ప్రాంతంలో బైకును ఢీ కొట్టింది.. 300 మీటర్ల వరకు బైకును ఈడ్చుకొని వెళ్లిన ట్రావెల్ బస్సు, బస్సు క్రింది భాగంలో బైకు చొరబడి నుజ్జు నుజ్జు కావడంతో బైకు పెట్రోల్ ట్యాంక్ పేలి కావేరీ ట్రావెల్స్ బస్సు కు మంటలు వ్యాపించాయి, ట్రావెల్స్ బస్సు డీజిల్ ట్యాంక్ కి మంటలు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు భారీ ఎత్తున వ్యాపించాయి, 20 నిమిషాల వ్యవధిలో సంపూర్ణంగా బస్సు తగలబడిపోయింది..41 మంది ప్రయాణికులు బెంగళూరు వెళ్తుండగా ఈ ఘటన సంభవించింది..అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఎమర్జెన్సీ విండో పగలగొట్టి 20 మంది ప్రయాణికులు ప్రాణాలను కాపాడుకున్నారు..మిగతావారు అర్ధరాత్రి సమయం కాబట్టి నిద్రలో ఉండగా కూర్చున్న సీట్లోనే సజీవ దహనం కావడం చాలా బాధాకరం అని స్థానికులు కంటతడి పెట్టుకున్నారు..దారిన వెళ్లే తోటి ప్రయాణికులు సమాచారం పోలీసులకు చేరవేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సేఫ్టీ అధికారులు బస్సు మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు..

ఐనా అగ్నికి హోవుతి అయిన 19 మంది ప్రయాణికులు, బైక్ ఇస్ట్ శివశంకర్ చనిపోవడం జరిగింది..మృతుల సంఖ్య 20 కి చేరింది అని అధికారులు తెలిపారు..

# కుటుంబ కలహాం.... ప్రాణం తీసింది....

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని మంజీరా నగర్ కాలనీకి చెందిన తన్నీరు శ్రీను (49) ఇంట్లో తన భార్యతో గొడవ పెట్టుకొని ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయాడు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువులకు తెలిసిన వాళ్లకి ఫోన్ చేసి అడగగా ఆచూకీ లభించకపోవడంతో అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు 22 10 2025 నాడు అదృశ్యం అయ్యాడు అని చేయగా పోలీసులు నమోదు చేయడం జరిగింది..24 10 2025 ఉదయం 7:30 నిమిషాల సమయంలో 100 కు ఫోన్ రాగానే అమీన్పూర్ పోలీసులు జయలక్ష్మి నగర్ కాలనీ బీరంగూడలోని శంభునికుంట చెరువులో ఒక మగ వ్యక్తి మృతదేహం ఉంది అని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి చూడగా మిస్సింగ్ దరఖాస్తు వచ్చిన ఫిర్యాదారుని మృతదేహం తన తండ్రి తన్నీరు శ్రీను మృతదేహం అని గుర్తించారు. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యుల గుండెలు బాదుకుని కన్నీరు పెట్టుకున్నారు.వెంటనే మృతదేహాన్ని పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

# విజ్ఞాన వినియోగంతో ఉజ్వల భవిష్యత్తు పొందాలి



(మొదటి పేజీ తరువాయి..)

రీసెర్చ్ సెంటర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి వాటి పరిశోధనా ఫలాలను రైతులకు చేరువ చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పరిశోధనా విద్యార్థులు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను పొంది మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. నూతన సాంకేతికతతో అద్భుత వంగడాలు, ఆహార సంపద సృష్టించి దేశ పునర్నిర్మాణంలో కావేరి విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. యువ శాస్త్రవేత్తలకు అద్భుతాలు సృష్టించే సత్తా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లాలని చెప్పారు. ముఖ్యంగా దేశంలోనే మొట్టమొదటి అగ్రిటెక్ యూనివర్సిటీ కాగా, ఆధునిక సాంకేతికత జోడించి పరిశోధన విద్యార్థులు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలు అందించాలని అన్నారు. విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా ఉండాలని, విజ్ఞానాన్ని వినియోగించి ఉజ్వల భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు, ప్రాక్టికల్ నాలెడ్జ్ కి ప్రాధాన్యత ఇస్తూ విభిన్న రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే విజన్ తో ముందుకు వెళ్తున్న కావేరి విత్తన పరిశోధన కేంద్రం చక్కటి ఫలితాలు సాధించి ఖ్యాతి గడించాలని ఆకాంక్షించారు. డ్రోన్ టెక్నాలజీ అభివృద్ధితో నిరంతర ఆవిష్కరణలు జరగాలని, దైనందిన జీవితంలో డ్రోన్ టెక్నాలజీ ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. అంతేగాకుండా పర్యావరణానికి హాని జరగకుండా సహజ సిద్ధంగా లభించే సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారం పెరిగి ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు సాధించాలని వివరించారు. కాగా మొదటగా కావేరి విశ్వవిద్యాలయం సాధించిన పురోగతి, క్షేత్రస్థాయి పరిశోధనలు, అధునాతన వసతులు, ఎంటమాలజీ, పాథాలజీ, బ్రీడింగ్ , ఫిజియోలజీ ల్యాబ్స్ తదితర పరిశీలించగా, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో వివిధ రకాల డ్రోన్ టెక్నాలజీ, రోబో టెక్నాలజీ, 3డి ప్రింటింగ్, ఏఆర్ అండ్ విఆర్ మోడల్స్, అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ తిలకించారు. అనంతరం కావేరి యూనివర్సిటీ ఛాన్సలర్ జీవి భాస్కరరావు, వైస్ చాన్సలర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ కావేరి యూనివర్సిటీ అద్భుత పరిశోధనలతో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కావేరి సీడ్స్ కంపెనీతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు రాష్ట్ర వ్యవసాయ రంగానికి మనోబలం కలిగిస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్, ఏసిపి నర్సింలు, ఆర్డీవో చంద్రకళ, ఎమ్మార్వో రఘువీరా రెడ్డి, కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు, స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ హర్ష పొలసాని, అగ్రికల్చరల్ డీన్ ప్రతాప్ కుమార్ రెడ్డి, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ కొండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దిగుబడి తగ్గి నిరాశ... వరి కోతకు రానివ్వని వర్షాలు

(మొదటి పేజీ తరువాయి..)

**పంటల నష్టం కానీ ఎవరూ పట్టించుకోరు**

వర్షాల దెబ్బకు పత్తి పంటలో నష్టం తీవ్రంగా పెరిగింది. వరి కోతకు సిద్ధమైన రైతులు ఎప్పుడు ఆగుతుందో తెలియని వర్షంతో ఆందోళన చెందుతున్నారు.యూరియా కొరత, ఎరువుల ఖరీదు, అప్పులు ఇప్పుడు పంట కోత సమయానికే ప్రకృతి దెబ్బతీశింది.

### నేతలకు ఎన్నికలే ముఖ్యం రైతులు పక్కన!

అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ఏ ఒక్క నాయకుడు కూడా రైతుల వద్దకు వెళ్లి వారి పరిస్థితి తెలుసుకోవడం లేదు. పత్తి పంట దిగుబడి ఎంత తగ్గిందో, వరి పంటలు ఎక్కడ పాడైపోతున్నాయో తెలుసుకోవాలనే ఆసక్తి కూడా కనపడటం లేదు.స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మాత్రమే నేతల దృష్టిలో కనిపిస్తోంది.

### కొనుగోలు కేంద్రాల కోసం రైతుల ఎదురుచూపులు

రైతులు ఇప్పుడు ప్రభుత్వం ఎప్పుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తుందో ఎదురుచూస్తున్నారు.వరి కోత మొదలైనప్పటికీ కొనుగోలు కేంద్రాలపై స్పష్టత లేక రైతులు ఆందోళనలో ఉన్నారు. కనీసం ధైర్యం చెప్పి "మేమున్నాం" అని చెప్పే నాయకుడు లేడని రైతులు వాపోతున్నారు.పంటల కష్టం పంచుకోవడమే నాయకుల బాధ్యత కావాలి. కానీ మాటలకే పరిమితమైపోయింది ఆ ప్రేమ. వర్షాల దెబ్బతో పంటలు పాడవుతుంటే, ఎవ్వరూ రైతుల వెంటే లేరు.ప్రకృతి దెబ్బకు రాజకీయ నిర్లక్ష్యం తోడు కావడంతో రైతు భవిష్యత్తు మళ్లీ ప్రశ్నార్ధకమవుతోంది.

# ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. కాగా గత రెండు మూడు రోజులుగా వాతావరణం లో మార్పుల కారణంగా ఆకాశం దట్టమైన మేఘాలతో కమ్ముకున్న నేపథ్యంలో స్థానిక రైతులు శివాజీ స్టేడియం ప్రాంగణంలో తమ పంటను ఆరబెడుతున్నారు. వరి పంట వేశామని, వర్షాలు పడుతున్నందున పంట నష్టం జరగకుండా అధికారులు వెంటనే స్పందించి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పండించిన ధాన్యం నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ స్థానిక రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి అందజేత



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**
మండలం లోని వ్యవసాయ క్షేత్రంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న,రాజు (23) గత ఏడు సంవత్సరాలుగా రక్త హీనతతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రి డాక్టర్లతో స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. స్పందిస్తూ తక్షణమే సిఎం సహాయనిధి కోసం ప్రత్యేక చొరవ తీసుకొని మెరుగైన వైద్య చికిత్స కోసం రూ.4 లక్షలు చెక్కును నిమ్స్ ఆసుపత్రి ఆవరణలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బాధితుడికి అందజేశారు. అనంతరం లబ్ధిదారుడు ఎమ్మెల్యే మాణిక్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవ్ రెడ్డి, నర్సింలు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు, మొహియుద్దీన్ , కోహీర్ మండల మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవికిరణ్, యువ నాయకులు మిథున్ రాజ్, ముర్తుజా, ఫిర్దోస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కూటిగల్ పంచాయతీ కార్యదర్శి మెమో జారీ....

**మద్దూరు/దూల్మిట్ట,మేజర్ న్యూస్....**



దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో తీర్మానం కోసం నామమాత్రంగా గ్రామసభ అనే శీర్షిక సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి దూల్మిట్ట మండల ఎంపీడీవో వీర రాజు స్పందించారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శి కి ఎంపీడీవో వీర రాజు మెమో జారీ చేశారు. గ్రామ ప్రత్యేక అధికారికి సమాచారం లేకుండా గ్రామసభ ఎందుకు పెట్టారు ఒకవేళ పెడితే అధికారి హాజరు కాకపోయినాప్పటికీ తీర్మానంపై సంతకం ఎలా వచ్చింది అని సంతకం ముందు రోజు ఎలా పెడతారు అనే అంశాలను మెమోలో పొందుపరిచారు. సిసిఏ రూల్స్ ప్రకారం మీపై చర్యలు ఎందుకు తీసుకోరాదో తెలుపాలని దీనిపై మూడు రోజుల వ్యవధిలో వివరణ ఇవ్వాలని మెమోలో ఎంపీడీవో పేర్కొన్నారు.

# 10వ తరగతి ప్రత్యేక తరగతుల పరిశీలన



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
శుక్రవారం రోజు సదాశివపేట మండలంలో గల వెల్టూర్ గ్రామంలో గల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం మరియు ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.
ఉన్నత పాఠశాల వెల్టూర్ నందు 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించి, విద్యార్థులకు జరుగుచున్న సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్.ఏ)-1 పరీక్షలను పరిశీలించి, విద్యార్థులకు పలు సూచనలు అనగా ప్రశ్నాపత్రంలో వచ్చిన ప్రశ్నలు జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని, అర్థం కాని విషయాలను,పరీక్షా అనంతరం సబ్జెక్టు టీచర్లకు అడిగి నివృత్తి చేసుకోవాలని తెలపడం జరిగిందన్నారు, అదేవిధంగా ప్రతిరోజు ఇంటి వద్ద ఉదయం మరియు సాయంత్రం విషయాల వారీగా సమయసారణి వేసుకొని, ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలని, అర్థం కాని విషయాలను తరగతిలో టీచర్స్ ను అడిగి తెలుసుకోవాలని తెలుపడం జరిగిందన్నారు.ప్రాథమిక పాఠశాల ఇంగ్లీష్ మీడియం లో పూర్వ ప్రాథమిక తరగతిని పరిశీలించగా ఇప్పటివరకు 9 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందడం జరిగిందని హెచ్.ఎం తెలిపారని, ఇంకా సంఖ్యను పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెచ్.ఎం కు తెలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎంలు కుబ్యానాయక్, రామ్ నర్సింహారెడ్డి, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాస్ కు వినతిపత్రం...




**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**
హైదరాబాదులోని రాంపల్లి స్థానికుడైన గోసంరక్షకుడు సోనుసింగ్ పైనా ఇబ్రహీం తన అనుచర వర్గంతో కలసి తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుకునూరుపల్లి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఐ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు నందకిషోర్ శర్మ మాట్లాడుతూ గోహత్య చట్టం అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోనుసింగ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వ్యక్తిపై లేనిపోని ఆరోపణలను చేస్తూ కేసును తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండిస్తున్నాం.దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాజీవ్ రహదారిపై చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి గోవులను అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకోకపోతే హిందువు సంఘాలు తీవ్రమైన ఆందోళనలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సదానంద గౌడ్ బోనాల రాజు కొప్పునూరు వీరేశం గౌరారం కిష్టయ్య మంద రాజు రాజకుమార్ లు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మద్దూర్/మేజర్ న్యూస్....**
వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ హుస్నాబాద్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గల 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో 3.15 ఎంవిఏ స్థానంలో ఐదు ఎంవిఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. దీనిని డిఈ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా మెరుగైన విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఏడిఈ వెంకట్ గౌడ్, మద్దూర్ ఏఈ అశోక్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయం

## కారు గుర్తుకు ఓటేస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెబుతున్నారు

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**గజ్వేల్ మేజర్ న్యూస్.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ శివాజీ నగర్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బాగంగా బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు నేతృత్వంలో మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇంఛార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి లతో కలిసి ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ పాల్గొని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోపన్న చేసిన సంక్షేమాన్ని మరవొద్దని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, ప్రతీ ఒక్క నిరుపేదతో పాటు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి



మాగంటి సునీతా గోపీనాథ్ నుగెలిపించాలన్నారు.సంక్షేమ సారథి, హైదరాబాద్ అభివృద్ధి ప్రదాత మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని నగర ప్రజలు బలంగా కోరుకుంటున్నారని వారు అన్నారు. ఇక్కడి ప్రజలు కేసీఆర్ పాలనను ఇప్పటికీ మర్చిపోలేకపోతున్నారని, ఎవరిని కదిలిం చిన కేసీఆర్ సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ఆయన నాయకత్వమే శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబాటుకు గురైన నగర బస్తీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏ విధంగా అభివృద్ధి చెందిందో మనందరికీ తెలుసు అని, ప్రపంచ స్థాయి పరిశ్రమలు, అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా నగరంలో మౌలిక వసతులు కల్పన, సామాన్య ప్రజలు సైతం ప్రశాంత వాతావరణంలో జీవించే విధంగా శాంతి భద్రతల పరిరక్షణ, నగరవాసులకు ఉపాధి మార్గాలు చూపే కేంద్రాల ఏర్పాటు వంటి ఎన్నో వసతులను కల్పించిన ఘనత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయమనే భావన కలుగుతుందని, మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరనే విషయం ప్రజలతో మాట్లాడితే తెలుస్తుందని వివరించారు. బీఆర్ఎస్ పార్టీపై, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ చేసిన పనులు తప్ప ఇక్కడ కొత్తగా చేసిందేమీ లేదన్నారు. ఇక్కడ ఓటర్లు స్వచ్ఛందంగా తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకొని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు కోసం తమ వంతుగా కృషి చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నేతలు సప్పిడి శ్రీనివాస్, రమేష్ గౌడ్, బిమప్ప, సంతోష్, సత్య, అనిల్, నరేష్, చందు, దారా సింగ్, మల్లేష్, భారత్, బార సింగ్, బస్తి వాసులు, నియోజకవర్గ స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

కొల్చారం మండలం కేంద్రంలో శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు రంగంపేట, రాంపూర్ గ్రామాలకు సంబంధించిన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. సంగాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించిన లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. చిన్నగనాపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు



ప్రమాదంకు గురై గాయపడ్డ మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అట్టి ప్రమాదంలో మరణించిన మంగళి దుర్గ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోరీ జరుగుతున్న విషయాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు అవేర్నెస్ చేయడంలో భాగంగా ప్రతి గ్రామము నుండి 100 మంది సంతకాల సేకరణ చేయాలని తలంపుతో ఈరోజు సంగాయిపేట గ్రామము నుండి ప్రచారము మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్, సంగాయిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆగం గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సంజీవరెడ్డి, నరసింహారెడ్డి, యోహాన్ తదితరులు పాల్గొన్నారు

# మల్లేపల్లి పాఠశాలలో సరస్వతి విగ్రహ ఆవిష్కరణ"



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని మల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దాత, మల్లేపల్లి ఆయిల్ రెడ్డి కుటుంబానికి చెందిన నాగరాణి నరసింహారెడ్డి గారు స్వయంగా విగ్రహాన్ని బహుకరించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు చదువుకొని ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను. విద్యే సమాజాన్ని మార్చే శక్తి. ప్రతి విద్యార్థి రోజు సరస్వతి తల్లికి వందనం చేసి విద్యకు గౌరవం ఇవ్వాలి. ప్రతి పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేయాలని నా మనసులో కోరిక ఉంది," అని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఆధ్యాత్మికతతో, సాంస్కృతిక వాతావరణంలో జరిగింది.

# పట్టణ ప్లానింగ్కు అడ్డం... కూల్చి సమం...

**నిబంధనలు ఉల్లంఘిస్తే... యాక్షన్ తప్పదు...**

**ప్లానింగ్ అధికారుల దాడులు... కూలిన అక్రమాలు...**

**నిబంధనలు లెక్కచేయని నిర్మాణాలకు గట్టి హెచ్చరిక...**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 343/10 బంధం కొమ్ముల్లో అక్రమ నిర్మాణాలను శుక్రవారం కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు..ఈ సందర్భంగా కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ... అనుమతి లేకుండా కట్టడాలు నిర్మిస్తే కూల్చివేతలు తప్పు అంటూ ఆమె హెచ్చరించారు..పట్టణ అభివృద్ధి కోసం టౌన్ ప్లానింగ్ అత్యంత డ్రైవ్, ప్లానింగ్ సెట్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలు తొలగించబడ్డాయి. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు ఈ కూల్చివేత కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సదర్ శోభలో సత్తా చాటిన పశుగోపకులు...

### సదర్ జాతరలో పశువుల పరేడ్ కన్నుల పండువగా... సదరు ఉత్సవాల్లో దున్నపోతుల విన్యాసాలు ప్రధాన ఆకర్షణ...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీర్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు సాయిబాబా గుడి సమీపంలో రాగం సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదర్ సంబరాల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి , ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సదర్ మహోత్సవం నేటి తరానికి వారసత్వ సందేశం, పశుగోపకుల పండుగ సదర్ వేడుకలు, నైపుణ్య ప్రదర్శన ప్రతి దున్నపోతు కళాకారుడి నైపుణ్యాన్ని చూపిస్తుంది..చిన్నారుల నుండి పెద్దవారు వరకు అందరికీ ఆసక్తికరమైన విన్యాసాలు, ఊరు వాడ పట్టణ ప్రజలు కలిసి ఉత్సవాన్ని ఆనందంగా జరుపుకుంటారు. యాదవులు సేవా భవన్ కలిగి ఉంటారని సమాజంలో తమకంటూ ప్రత్యేకతను ఎల్లప్పుడూ చాటుకుంటారని ఆయన అన్నారు యాదవుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కృష్ణ, కొల్లూరు చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు ముదిరాజ్, యాదగిరి దాసు యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ 2025




**కొండాపూర్ మేజర్ న్యూస్**

రావు'స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ %-% 2025 ను సంగారెడ్డి శాఖలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రపంచ అవగాహన, రాజనీతీ నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కాన్ఫరెన్స్‌లో రావు'స్ గ్రూప్‌కు చెందిన ఏడు శాఖల విద్యార్థులు, యునైటెడ్ నేషన్స్‌కి చెందిన 35 దేశాలను ప్రతినిధులుగా ప్రాతినిధ్యం వహించారు. అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రపంచ సమస్యలపై చర్చిస్తూ, యుఎన్ విధానాలను అనుసరించి, సృజనాత్మక పరిష్కారాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా డా. ఎం.ఆర్. మురళీ ప్రసాద్ హాజరయ్యారు. %ఖఖ% కామన్‌వెల్త్ ఫెలో, %ఖఖ% కామన్‌వెల్త్ సెక్రటేరియట్ కమిషన్ కౌంట్రీ అంబాసిడర్, సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషియల్ స్టడీస్ హైదరాబాద్ లో లైబ్రేరియన్ (ప్రొఫెసర్ స్థాయి) గా, భారత ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలో సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రావు'స్ గ్రూప్ సీఈఓ శ్రీ నిధిన్ రావు పొల్సాని, అకాడెమిక్ డైరెక్టర్ శ్రీమతి కె. లక్ష్మీరావు, అకాడెమిక్ అడ్వైజర్ డా. పార్థసారథి అధ్యక్షత వహించారు. విద్యార్థుల ప్రదర్శన, ఆత్మవిశ్వాసం, పరిశోధనాధారిత చర్చలకు నాయకత్వ బృందం అభినందనలు తెలిపింది. కార్యక్రమం చివర్లో బెస్ట్ డెలిగేట్, బెస్ట్ స్పీకర్, బెస్ట్ కాస్ట్యూమ్, బెస్ట్ టీచర్ (ట్రైనింగ్), బెస్ట్ స్కూల్ (పార్టిసిపేషన్) అవార్డులు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా సీఈఓ శ్రీ నిధిన్ రావు పొల్సాని మాట్లాడుతూ కాన్ఫరెన్స్ అనేది ఒక ఈవెంట్ మాత్రమే కాదు - విద్యార్థులను ధైర్యవంతమైన కమ్యూనికేటర్లు




## ఘనంగా లక్ష్మీ సత్తి,రూప సత్తి జాతర ఉత్సవాలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



గిరిజనుల ఆరాధ్య దైవం లక్ష్మీసత్తి, రూపా సత్తి జాతర ఉత్సవాలు కొండాపూర్ లో ఘనంగా జరిగాయి. శుక్రవారం మండల కేంద్రమైన కొండాపూర్ శుక్రవారం లక్ష్మీ సత్తి, రూపా సత్తి ఆలయాల్లో నిజామాబాద్ మహబూబ్ నగర్, బాన్సువాడ, షాద్ నగర్, వికారాబాద్, ఎల్లారెడ్డి ప్రాంతాలకు చెందిన లలావత్ పాడా కేతవత్ పాడా వంశస్తులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. తమ చిన్నారుల పుట్టు వెంట్రుకలను అమ్మవారి సమర్పించారు. కుటుంబీకులతో పాటు బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయాల్లో పూజలు నిర్వహించి భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోతిలాల్, వంశస్థులు గొప్యానాయక్, సిరి చంద్, ప్రకాష్, బీర్ మల్, తార చంద్, శ్రీను, రూప్ సింగ్, మాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధన్ రెడ్డి స్వగృహంలో సుదర్శన హోమం...



**గుమ్మడిదల మేజర్ న్యూస్**

గుమ్మడిదల మండల కేంద్రంలోని సీజేఆర్ ట్రస్ట్ బిఆర్ఎస్ నాయకులు చిమ్మల గోవర్ధన్ రెడ్డి స్వగృహంలో సుదర్శన హోమం ఘనంగా కన్నుల పండుగ నిర్వహించారు..వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... శుక్రవారం స్వగృహంలో సుదర్శన హోమం చేయడం చాలా సంతోషం అని ఆయన అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆ తల్లి దయతో చల్లంగా ఉండాలని ఈ కార్యక్రమాలు నిర్వహించాం అని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఈ హోమంలో పాల్గొన్నారు..

# రింగ్ రోడ్డుపై అగ్ని కలకలం... కారులో మంటలు...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

### సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు...
### శుభకార్యానికి వెళ్తూ ఘటన...
### ఎగ్జిట్ నెంబర్ 3లో. ప్రయాణికులను కారులో నుంచి దింపిన బిఆర్ఎస్ నాయకులు మాణిక్ యాదవ్...
### వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం..
### మంటలను అర్పిన అగ్నిమాపక సిబ్బంది...

పటాన్ చేరు ఓ ఆర్ ఆర్ పై అగ్ని ప్రమాదం సంభవించింది. వివరాలకు వెళ్తే ... ఎగ్జిట్ నెంబర్ 3, కారులో మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లాకు చెందిన వాస్తవ్యులు కుటుంబ సమేతంగా శంకరపల్లి లో శుభకార్యానికి వెళుతుండగా పటాన్ చేరు ఎగ్జిట్ నెంబర్ 3లో వారు వెళుతున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి, అప్రమత్తమైన తోటి ప్రయాణికులు వెంటనే కారు ఆపి కారులో నుంచి ప్రయాణికులను దింపి ,ప్రాణాలను కాపాడారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. తప్పిన ప్రాణప్రాయం.. శుభకార్యానికి వెళుతూ ఈ ఘటన జరగడం దురదృష్టకరం అని వాపోయారు.. ఒక్కసారిగా ప్రయాణికులు గుండెలు బాదుకున్నారు. ఏ ఒక్కరికి ఏమి జరుగుతుందో ఏమవుతుందో, కుటుంబంలో అన్న సందేహంతో ప్రయాణికులు భయందోళనకు గురయ్యారు..బిఆర్ఎస్ నాయకులు మణిక్ యాదవ్ కారు ఆపి సహాయ చర్యలు చేపట్టారు..సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రింగ్ రోడ్డుపై వెళ్తున్న సమయంలో దట్టమైన మంటలు వ్యాపించే సమయం లోనే ప్రయాణికులను కారులో నుంచి దింపి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం చేయడంతో ఘటన స్థలానికి తొందరగా చేరుకొని మంటలను అదుపు చేశారు. కారులో ప్రయాణించే వారు సురక్షితంగా బయటపడ్డారు. అని ఆయన అన్నారు..





# పేకాట రాయళ్లపై.. బెల్టు తీస్తుండ్రు...

**మొన్న రేజింతల్, నిన్న మూర్తుజాపూర్, నేడు రాజోలలో...**
**పోలీసుల దాడులపై పేకాట నిర్వాహకులకు దడా..**
**పేకాట ఎక్కడ ఆడినా.. దాడులు నిర్వహించి కేసులు చేస్తాం..**
**హద్నూర్ ఎస్సై సుజిత్**

**న్యాల్కల్, మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలో పేకాట మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. నిత్యంవేల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఆయా గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా జూదం ఆడుతూ పోలీసులకు సవాల్ గా మారింది. ఈ నెల 19వ తేదీన మండలంలోని రేజింతల్ గ్రామంలో , 21వ తేదీన ముర్తుజాపూర్ లో, శుక్రవారం నాడు రాజోలలో పేకాట ఆడున్నట్లు హద్నూర్ పోలీసులకు సమాచారం అందడంతో హద్నూర్ ఎస్ఐ సుజిత్ తన సిబ్బందితో దాడులు నిర్వహించి పట్టుబడిన నగదుతో పాటు పేక ముక్కులను స్వాధీనం చేసుకొని పేకాట రాయళ్లపై కాకీలుబెల్టు తీస్తూ బెండు తీస్తున్నారు.. దీంతో పేకాట నిర్వహికులకు పేకాట ఎక్కడ ఆడాలో అర్థం కాక వారి గుండెల్లో దడా పుట్టించేలా చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు మండలంలోని రాజోల గ్రామంలో గల జర్నప్ప వ్యవసాయ క్షేత్రంలోని చెరుకు తోట లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడులు నిర్వహించి 11మంది పేకాట రాయళ్లపై కేసు నమోదు చేశారు. కాగా వారి వద్ద నుండి రూ:1,80,000 నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో హద్నూర్ పోలీసులు అంటేనే వామ్మో అన్నట్లు గా పేకాట స్థావరాలపై దాడులు చేయడంతో మండల వాసులు ఎస్ఐ పని తీరును అభినందిస్తున్నారు.

పేకాట ఆడితే ఎంతటి వారినైనా సహించేది లేదు హద్నూర్ ఎస్ఐ సుజిత్

పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందితే వారు ఆడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించి కేసు నమోదు చేస్తామని, ఇందులో ఎంతటి వారినైనా సరే సహించేది లేదని హద్నూర్ ఎస్ఐ సుజిత్ హెచ్చరించారు. ఇప్పటికే మండలంలో ఆయా గ్రామాల్లో ఆడిన పేకాట స్థావరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే ఎవరైనా పేకాట ఆడుతున్నట్లు సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ముఖ్యంగా పేకాట ఆడి తమ జీవితాలు, కుటుంబాలను ఆగం చేసుకోవద్దని సూచించారు.

# కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పలు శుభకార్యాలలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట మండలం, సంగారెడ్డి జిల్లాలోని వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొని వారిని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు సదాశివపేటలోని బంగారు మైసమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన ఇటిక్యాల రాజు దంపతుల ఫంక్షన్ కు మరియు బాలాజీ గార్డెన్స్ లోని పెళ్లి వేడుకకు మరియు సంగారెడ్డిలో పల్లవి అపార్ట్మెంట్ నందు తన ఆప్తమిత్రుడు చెల్మెడ (ఆరూర్) అంజన్న గారి నూతన గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పిల్లోడి విశ్వనాథం, బండి రాజు, అనిల్ రాగం, ఆనంద్, అంజి గౌడ్, తాలెల్మ రాము, సోమ శంకర్, పరమేష్, వెంకట్ మరియు పి. ఎం. ఆర్. యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన శ్రీధర్ రెడ్డి

**కొండాపూర్ మేజర్ న్యూస్**



హైదరాబాదులో ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈరోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు గౌరీ రెడ్డి శ్రీ రెడ్డి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆప్యాయంగా పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అందుకు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. చాలాకాలం తర్వాత నన్ను పలకరించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నానాని అన్నారు

# మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములం కావాలి

## బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ పారిశ్రామికవేత్తలతో సమావేశం



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని సాయిబాబా మందిరం ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు మున్సిపల్ కమిషనర్ బి.కిషన్ అధ్యక్షతన పారిశ్రామికవేత్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... పరిశ్రమల ఏజమాన్యం వెంటనే ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆస్తి పన్నులు కూడా బకాయిలు లేకుండా జరిమానాకు గురికాకుండా తక్షణమే చెల్లించాలని తద్వారా అభివృద్ధికి సహకరించాలని సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 70% శాతం నిధులు పారిశ్రామిక వాడకే వెచ్చించి సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో మరో 15 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని త్వరలో ఈ నిధులు మంజూరు చేయించి మిగిలిన అభివృద్ధి పనులను సైతం సకాలంలో పూర్తి చేయడానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రావు, మున్సిపల్ అధికారులు సూచించిన అంశాలను దృష్టిలో పెట్టుకొని అన్ని విధాల సంపూర్ణ సహకారం అందించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములమవుతామన్నారు. అనంతరం అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాయుడు బొల్లారం పారిశ్రామిక వాడలోని పరిశ్రమల యజమానులు అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు అయ్యప్ప స్వాముల పాదయాత్ర

## పాదయాత్రలో పాల్గొన్న పృథ్వీరాజ్...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గానికి చెందిన అయ్యప్ప స్వాములు శుక్రవారం బిహెచ్ఇఎల్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి శబరిమల అయ్యప్పస్వామి దేవాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు..పాదయాత్రకు మాధురి పృధ్విరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి యాత్రను ఘనంగా ప్రారంభించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి మాలధారణ వేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో 41 రోజు కఠిన దీక్ష చేస్తూ స్వామివారి కృపలో పాత్రులు అవుతారు..భక్తులు మాల ధరించి 41 వ రోజు దీక్ష పూర్తిగా కంప్లీట్ చేసి స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంటుందని ఆయన తెలిపారు. 41 రోజులపాటు అయ్యప్ప స్వామి కొండకు పాదయాత్రగా వెళ్లడం అయ్యప్ప స్వామి దీవెనలు భక్తులపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు.



# జిల్లా వ్యాప్తంగా పంటల నమోదు 98 శాతం పూర్తయింది



**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ పంటల నమోదు కార్యక్రమం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా పంటల నమోదు 98 శాతం పూర్తయిందని,జిల్లాలో వరి, మొక్కజొన్న, ప్రత్తి, మినుము, పెసర మరియు కూరగాయ పంటలు కలిపి మొత్తం 3,46,510 ఎకరాల్లో సాగు చేయబడ్డాయని వివరించారు. ఈ పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు డిజిటల్ క్రాప్ మరియు సాధారణ పంటల నమోదు విధానాల ద్వారా తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన యాప్‌లో నమోదు చేస్తున్నారని తెలిపారు. పంటల నమోదు ఆధారంగా రైతులకు పంటల కొనుగోలు,కనీస మద్దతు ధర ఎంఎస్పి అందజేత,అలాగే వచ్చే సీజన్‌లో ఎరువులు,విత్తనాల ప్రణాళిక రూపొందించడంలో ఈ సమాచారం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కనీస నాణ్యత ప్రమాణాలు పాటించినట్లయితే రైతులు ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధరను పొందగలరని సూచించారు. నాణ్యమైన వడ్లను మాత్రమే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకుడు రాజ్ నారాయణ నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి సాంకేతిక వ్యవసాయ అధికారి యాదగిరి వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ సీఈవో మల్లారెడ్డి పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది సైకిల్ ర్యాలీ..




**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద సంస్మరణశంకరంపేటలో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పేట పట్టణ పురవీధుల గుండా పోలీస్ సిబ్బంది సైకిల్ ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా అమరులైన పోలీసులకు జోహార్లు అంటు నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగించారు పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ పాత గ్రామపంచాయతీ భవాని కమాన్ పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ లో మీదుగా పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. ఈ కార్యక్రమంలో పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన ఫాజల్ శుక్రవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తుడు రేషన్ డీలర్ నీలం తిరుపతి, మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి బాబు, బత్తుల లింగం, కమ్మరి మనోహర్, వార్డు మెంబర్ రాజు, షబ్బీర్,షాదుల్, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కంట రెడ్డి తిరుపతి రెడ్డి..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని జడ్ చెరువు తాండ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ చెల్లె స్వరూప రవి,ల వివాహానికి బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నందిగామ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాళం శ్రీనివాస్ గౌడ్, అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సంగు స్వామి, మంగ్యా నాయక్, గోపరి నర్సింలు, మావురంరాజు, లచ్చపేట రాములు గౌడ్, సుభాష్ నాయక్, పంపరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ గడప ప్రతిష్టాపన పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం పోచమ్మ తల్లి గడప ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోత్సవాల మధ్యన కాలనీ వాసులతో కలిసి మాజీ ఎంపీటీసీ వెంకటేశం గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ... ఆలయ నిర్మాణంలో దాతల సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో గడప ప్రతిష్ట లో పాల్గొన్నారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.



## హిందు వాహిని కార్యకర్తల అరెస్ట్.

**వట్పల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండల కేంద్రంలో ఈరోజు హిందూ వాహిని శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టినారు .గత రెండు రోజుల క్రితం మేడ్చల్ దగ్గర గోరక్షకులపై ఎంఐఎం మద్దతుతో, ఒక అభ్యర్థి తుపాకితో కాల్పులు జరుపగా ,ఒకరికి బుల్లెట్ తగిలి ప్రాణాపాయస్థితిలో ఉన్నట్టు తెలిసింది .అందుకు నిరసనగా, వట్టిపల్లి మండల కేంద్రంలో ధర్నా చేపట్టగా , ఎస్సై ఐ,లవ కుమార్ కార్యకర్తలను అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్కు తరలించినారు. కార్యకర్తలు మాట్లాడుతూ, అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, నిందితుడిని కఠినంగా శిక్షించే వరకు ,తెలంగాణ వ్యాప్తంగా హిందూ వాహిని సంఘాల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని అధ్యక్షులు పల్లె బాలాజీ రావు, వంశికృష్ణారెడ్డి ,సుధాకర్ రెడ్డి, వీరేశం, అరవింద్ ,ఆంజనేయులు ,ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగితం గ్రామానికి నూతన గ్రంథాలయం మంజూరు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సింగితం గ్రామ పంచాయతీ కి నూతనంగా గ్రంథాలయం మంజూరు కావడం జరిగింది. దీంతో గ్రామ యువకులు, ప్రజలు నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి గ్రంథాలయం రావడానికి కృషి చేసిన మంత్రి దామోదర్ రాజ నర్సింహా గారికి, మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ అంజయ్య గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సింగితం గ్రామానికి గ్రంథాలయం మంజూరు కావడానికి ప్రత్యేక చొరవ చూపిన రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ముగిసిన ఆరోగ్య వైద్య శిబిరం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామపంచాయతీ లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని గ్రామాల ప్రజల సద్వినియం చేసుకోవాలన్నారు. గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకుంటున్న డాక్టర్ మోహన్ నాయక్ భగవంతుని ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజా మహేందర్,నసీరుద్దీన్, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు, వై వెంకటేశం, కొమ్మట సుధాకర్, సూరా రాములు, రాజు నాయక్, ప్రశాంత్ గౌడ్, వినయ్ గౌడ్, జాల శ్రీకాంత్, కొమ్మాట నాగరాజు, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.



# కంజు పిట్టల పెంపకంతో అధిక లాభాలు



## రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ సతీష్...

**మద్దూర్/మేజర్ న్యూస్....**

కంజు పిట్టల పెంపకంతో అధిక లాభాలు ఉన్నాయని రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ సతీష్ అన్నారు. శుక్రవారం మద్దూరుమండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో కంజు పిట్టల పెంపకంపై 33 జిల్లాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులతో కంజు పిట్టల పెంపకం ఫామ్ ని సందర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉపాధిని కల్పించి వారిని ధనవంతులుగా మార్చే కార్యక్రమంలో భాగంగా కంజు పిట్టల పెంపకంను సర్ఫ్ చేపట్టిందన్నారు. రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యనిర్వాహణ అధికారి హైదరాబాద్ గారి ఆదేశానుసారం ప్రతి జిల్లాకు ఒక కంజు పిట్టల పెంపకం యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అన్ని జిల్లాల నుండి గుర్తించిన కంజు పిట్టల పెంపకం లబ్ధిదారులకు రాష్ట్రస్థాయిలో రెండు రోజులు శిక్షణ అందించి శిక్షణ పొందిన 40 మందితో కంజు పిట్టల పెంపకం యూనిట్ చూడడానికి వచ్చినట్లు తెలిపారు. కంజు పిట్టల పెంపకానికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని తద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. కంజు పిట్టల మాంసం అత్యంత ఆరోగ్యకరమైనదని, రక్తహీనత, ఎలర్జీ, లాంటి నివారణకు ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల సభ్యులకు మరింత అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మద్దూర్ లోని కంజు పిట్టల పెంపకం కేంద్రంలో ప్రత్యక్షంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కంజు పిట్టల పెంపకం గురించి ఫామ్ నిర్వాహకులు బాధలు మహిళా సంఘాల సభ్యులకు కులంకషంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. తెలంగాణలో 33 జిల్లాలలో జిల్లాకు ఒక యూనిట్ చొప్పున ఈ కంజు పిట్టల పెంపకాన్ని చేపట్టినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో అక్కన్నపేట మండలానికి ఒక యూనిట్ మంజూరైనట్లు తెలిపారు. ఒక్కో యూనిట్ కి 3 లక్షల రుణాన్ని 6 శాతం వడ్డీతో మహిళా సంఘాల సభ్యులకు ఇస్తున్నట్లు తెలిపారు. కంజు పిట్టల పెంపకంతో అధిక లాభాలు ఉన్నాయని ఆరోగ్యానికి కంజు పిట్టల మాంసం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూర్, జగదేవపూర్, అక్కన్నపేట, ఏపీఎంలు ప్రకాశం, నరసయ్య, సురేందర్, సీసీలు కనక చంద్రం, మహేందర్, చంద్రమౌళి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని ధర్మారం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మద్దూర్ తహసిల్దార్ ఏజి రహీం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మూడు ఐకెపి ఏడు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేసి మిల్లులకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ ను కలిసిన సిపి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, జిల్లాలోని గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కావేరి సీడ్స్, కావేరి యూనివర్సిటీ, కావేరి రీఛార్జ్ రిసర్చ్ సెంటర్, పర్యటన సందర్భంగా శుక్రవారం రోజున కావేరి సీడ్స్ కంపెనీ ఆవరణలో పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. తదనంతరం గవర్నర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్



## డిఎస్పి నరేందర్ గౌడ్ సీఐ రంగకృష్ణ

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ డివిజన్ లో పోలీస్ ఆవరణంలో శుక్రవారం పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవం భాగంగా విద్యార్థి విద్యార్థులకు తూప్రాన్ డివిజన్ కార్యాలయంలో విద్యార్థులకు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం పురస్కరించుకొని ఓపన్ హౌస్ కార్యక్రమం చేపట్టారు ఓపెన్ హౌస్ కు విద్యార్థి విద్యార్థులకు పోలీస్ ఆయుధాలు, చట్టాలపై, సీసీ పోటేజీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ డిఎస్పి హాజరై విద్యార్థులతో మాట్లాడుతూ దేశ రక్షణ కోసం సైనికులు ప్రజారక్షణ కోసం పోలీసులు నిరంతరం పనిచేస్తారని వాళ్లకు సూచించారు, ఈ కార్యక్రమంలో సీఐ రంగ కృష్ణ, ఎస్సై శివానందం, జ్యోతి, యాదగిరి, ఏ ఎస్ ఐ వాణి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,



# చిన్న ఘనపూర్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**

కొల్చారం మండల కేంద్రంలోని చిన్న ఘనపూర్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ ప్రాథమిక పాఠశాల చిన్న ఘనపూర్ నందు మండల విద్యాధికారి సత్యనారాయణ రావు సందర్శించారు.సందర్శించి, విద్యార్థులను పరిరక్షించడం జరిగింది,పాఠశాలలో ఎఫ్ ఎల్ న్ అమలు,కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రవేశపెట్టిన జి బి ఎల్ అమలు తీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.





# కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండలంలోని తొనిగండ్ల మరియు లక్ష్మాపూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ రజనీకుమారి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలను తెలుసుకుని,కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.రైతులు తమ పంటలకు సంబంధించి రైస్ మిల్లుల యాజమాన్యాలు లారీల కేటాయింపులో సౌకర్యం కల్పించాలన్నారు.రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని అమ్మకం చేయాలన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.గ్రామాలలో రైతులు పంటలను నష్టపోకుండా తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కావేరి యూనివర్సిటీ, సీడ్స్‌ను సందర్శించిన గవర్నర్



**మార్కుకు మేజర్ న్యూస్ :**
మండలంలోని కావేరి యూనివర్సిటీ, కావేరి సీడ్స్ కంపెనీని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హైమావతి, సీపీ విజయ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సందర్శనలో గవర్నర్‌తో యూనివర్సిటీ చాన్సిలర్ జి.వి. భాస్కరరావు, వైస్ చాన్సలర్ డాక్టర్ వి. ప్రవీణ్‌రావు ప్రత్యక్షంగా వివిధ పరిశోధనా విభాగాలను పరిచయం చేశారు. మొదటగా యూనివర్సిటీ ప్రొఫైల్‌ను పరిశీలించిన గవర్నర్, అనంతరం ఎంటమాలజీ, పాథాలజీ, సాయిల్‌సైన్స్, బ్రీడింగ్, ఫిజియాలజీ ల్యాబ్స్ ను సందర్శించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్, ఏఆర్ వీఆర్ మోడల్స్, అగ్రికల్చరల్ ఇన్నోవేషన్స్ ను గవర్నర్ పరిశీలించారు. వర్మి కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలించిన అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ రీసెర్చ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సెంటర్‌లో టిష్యూ కల్చర్, జినోమిక్స్, స్పీడ్ బ్రీడింగ్, ప్లాంట్ హెల్త్ ల్యాబ్స్, జీన్ బ్యాంక్ సదుపాయాలను గవర్నర్ ప్రశంసించారు. విద్య, వ్యవసాయం, పరిశోధన అనే మూడు రంగాలు పరస్పర అనుసంధానమైతేనే సమగ్రాభివృద్ధి సాధ్యమని గవర్నర్ పేర్కొన్నారు. విద్యార్థులు సమాజ మార్పుకు దిక్సూచిలా మారాలని, విజ్ఞానం ద్వారా వ్యవసాయ రంగం మరింత బలోపేతం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలు, సాంకేతికత ఆధారిత వ్యవసాయ పరిజ్ఞానం అవసరాన్ని కూడా వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, తాసిల్దార్ రఘువీరా రెడ్డి, ఏసీపీ నరసింహులు, సీఐ మహేందర్ రెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీనివాసులు, పలు డీన్లు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రామయంపేటలో క్రొవ్వొత్తుల ర్యాలీ.

**రామాయంపేట మేజర్ న్యూస్**



రామయంపేట పట్టణంలో శుక్రవారం రాత్రి పోలీసులుకొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని క్యాండిల్స్ చేత పట్టుకొని వీధివీధిన తిరిగారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి సాయిదా పోలీసు బలగాలతో ఈ కార్యక్రమం జరిగింది. దీనిలో సి.ఐ వెంకటరాజా గౌడ్ ఎస్.ఐ బాలరాజు తో పాటు పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

# 20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ అందజేసిన ,ఎస్బిఐ దేవునూర్ శాఖ మేనేజర్.



**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**
వట్టిపల్లి మండలంలోని దేవనూరు గ్రామం లో వెలసిన (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) గజవాడ గ్రామానికి చెందిన ,మేతరి లచ్చుమ్మ ఇటీవల యాక్సిడెంట్లో చనిపోవడం జరిగింది. నామిని మేతరి లక్ష్మయ్యకు 20 లక్షల రూపాయల చెక్కు అందజేసినారు. ఏ బ్యాంకులో అయినా అకౌంట్ కలిగి ఉండి ,ఒక సంవత్సరానికి 1000 రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించిన ప్రతి వ్యక్తికి ,20 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. ఏ విధమైన యాక్సిడెంట్ అయిన సరే, పాము కాటు, పిడుగుపాటు ,కరెంటు షాట్, వాహన యక్సిడెంట్ జరిగిన వారి కుటుంబానికి ,అండగా 20 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది అన్నారు మేనేజర్ నరేష్ బాబు. ప్రతి వ్యక్తి ,ప్రతి వ్యవసాయదారుడు తప్పకుండా ఇలాంటి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు .చెక్ అందజేసిన వారిలో మేనేజర్ నరేష్ బాబు, క్యాషియర్ ఎం ప్రశాంత్, సిబ్బంది రవికుమార్, సిహెచ్ రమేష్, లబ్ధిదారుడు లక్ష్మయ్య పాల్గొన్నారు.

# డిజిటల్ మహిళా సంఘం డిజిటల్ మహిళా ఏర్పాటు చేసిన సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పోరేటర్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**
ఈ సందర్భంగా సంఘ సభ్యులతో పరస్పరం చర్చించిన ఆమె, మహిళల చేత తయారైన వివిధ ఉత్పత్తులను పరిశీలించి, వారి కృషి, ప్రతిభను అభినందించారు. మహిళా సాధికారత దిశగా ఇటువంటి సంఘాలు ముందుకు రావడం ఎంతో ఆనందదాయకమని సింధు ఆదర్శ్ రెడ్డి గారు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అందించే పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మహిళా సంఘం ప్రెసిడెంట్ శ్రీమతి రామ శ్రీనివాస్, సెక్రటరీ శ్రీమతి సీతా లక్ష్మి, ట్రెజరర్ శ్రీమతి అనిత.ఎం,గ్రోత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీమతి వసంతి చందా,ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీమతి కట్ట సుజిత, బీఆర్ఎస్ మహిళా సర్కిల్ సెక్రటరీ జయశ్రీ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# డిజిటల్ మహిళా బజార్ ను ప్రారంభించిన కార్పొరేటర్ పుష్పాన్ నగేష్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**
ఈరోజు రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో డిజిటల్ మహిళా సంఘం నుంచి కొత్తగా సమృద్ధి బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బురుగడ్డ పుష్పనగేష్ కార్పొరేటర్ మాట్లాడుతూ ఇక్కడ స్త్రీ శక్తి,సృజనాత్మకత,సంపాదన %-% అన్నీ కలిసే ఒక అద్భుతమైన వేదిక అని అలాగే శారీస్,జ్యువెలరీ,హెల్తీ ఫుడ్,ఆర్గానిక్ ప్రోడక్ట్స్,డిజిటల్ క్రియేటర్స్,కోచెస్,ఎడ్యుకేషన్ ఇంకా ఎన్నో ప్రత్యేక స్టాళ్లు మీ కోసం సిద్ధంగా ఉన్నాయి అని తెలిపారు.వారితో స్థానిక కాలనీ వాసులు.

